“నేను ఆయిషా రదియల్లాహు అన్హాను ఇలా ప్రశ్నించాను: “ఋతుస్రావ సమయములో తాను తప్పి పోయిన ఉపవాసాలను స్త్రీ తరువాత పూర్తి చేస్తుంది, కానీ తప్పిపోయిన నమాజులను పూర్తిచేయదు ఎందుకు?”

ము’ఆదహ్ బింత్ అబ్దిల్లాహ్ అల్ అదవియ్యహ్ (సహాబాల తరువాత తరానికి అంటే తాబయీనుల తరానికి చెందిన స్త్రీ) ఉల్లేఖన: “నేను ఆయిషా రదియల్లాహు అన్హాను ఇలా ప్రశ్నించాను: “ఋతుస్రావ సమయములో తాను తప్పి పోయిన ఉపవాసాలను స్త్రీ తరువాత పూర్తి చేస్తుంది, కానీ తప్పిపోయిన నమాజులను పూర్తిచేయదు ఎందుకు?” దానికి ఆమె “నీవు హరూరియ్యహ్ స్త్రీవా?” అని ప్రశ్నించినారు. నేను: “నేను హరూరియ్యహ్ స్త్రీని కాను, కానీ ఆసక్తి కొద్దీ అడిగాను” అన్నాను. అపుడు ఆమె ఇలా అన్నారు: “మాకు అలా జరిగేది. అయితే
తప్పిపోయిన ఉపవాసాలను పూర్తి చేయమని మేము ఆదేశించబడేవారము, కానీ (తప్పిపోయిన) నమాజులను పూర్తి చేయమని ఆదేశించబడే వారము కాము.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ము’అదహ్ అల్ అదవియ్యహ్ అనే స్త్రీ విశ్వాసుల మాతృమూర్తి అయిన ఆయిషా రదియల్లాహు అన్హాను ఇలా ప్రశ్నించినారు: “ఋతుస్రావంలో ఉన్న స్త్రీ తాను ఉండలేక పోయిన ఉపవాసాలను తరువాత పూర్తి చేస్తుంది, కానీ ఆ స్థితిలో చేయలేక పోయిన నమాజులను ఆ తరువాత పూర్తి చేయదు, ఎందుకు?” ఆయిషా రదియల్లాహు అన్హా ఆమెను “నీవు ఖారిజీయులలో ఒకరైన హరూరియ్యహ్’లలో ఒకరివా? వాళ్ళు మొండిగా, కఠినంగా ఉండేవారు, తరుచుగా ప్రశ్నల మీద ప్రశ్నలు అడుగుతూ ఉండేవారు” అని ప్రశ్నించినారు. ఆ స్త్రీ “లేదు, నేను ఖారిజీయురాలిని కాను, ఆసక్తి కొద్దీ ప్రశ్నించినాను” అని బదులిచ్చింది. అప్పుడు ఆయిషా రదియల్లాహు అన్హా ఇలా అన్నారు: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో మాకు ఋతుస్రావం సంభవించినప్పుడు మేము ఉండలేకపోయిన ఉపవాసాలను పూర్తి చేయమని ఆదేశించబడేవారము, కానీ నమాజుల విషయములో అలా ఆదేశించబడలేదు.”

http://www.sunnah.global/hadeeth/te/show/3449